



ఝరాసంగం : గ్రామాల్లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



కోహీర్ : బిలాల్‌పూర్‌లో ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మహిళలు

## అక్కడ గెలువనోడు..

బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

# ఇక్కడ గెలుస్తాడా?

- బీఆర్ఎస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి
- ఎన్నికల హామీలను అమలు చేస్తాం
- కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించండి
- ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తా
- కోహీర్ మండలంలో ఎన్నికల ప్రచారం
- బీఆర్ఎస్‌తో చేరుతున్న నాయకులు



కోహీర్ : బిలాల్‌పూర్ గ్రామంలో ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

కోహీర్/ జహీరాబాద్/ ఝరాసంగం, నవంబర్ 18 : ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరంగా సేవ చేశానని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు పిలుపునిచ్చారు. కోహీర్ మండలంలోని గురుజువాడ, బిలాల్‌పూర్, మనియార్‌పల్లి, పైడిగుమ్మల్ గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్‌రావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను కులమతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందించామని గుర్తు చేశారు. కాంగ్రెస్, టీడీపీ హయాంలో పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇచ్చేవారని విమర్శించారు.

**నాకు ఇక్కడే ఓటు ఉంది : మాణిక్‌రావు**

తాను స్థానికుడిని అని, కాంగ్రెస్, బీజేపీ, ఇతర పార్టీల అభ్యర్థులందరూ స్థానికేతరులని మాణిక్‌రావు గుర్తు చేశారు. తనకు ఇక్కడే ఓటు ఉందని, కాంగ్రెస్ అభ్యర్థికి వికారాబాద్‌లో ఉందని వెల్లడించారు. సొంత నియోజకవర్గంలో గెలువనివాళ్లు జహీరాబాద్‌లో ఎలా గెలుస్తారని? ప్రశ్నించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు బంటు రామకృష్ణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు, ఎన్నికల ఇన్‌చార్జి రామృష్ణారెడ్డి, సర్పంచ్‌లు రాజశేఖర్, రవికిరణ్, నర్సింహులు, సంగారెడ్డి, శకుంతల, వెంకట్‌రామిరెడ్డి, ఎంపీటీసీ బక్కారెడ్డి, నాయకులు దశరథ్‌రెడ్డి, నాగరాజు, కలీం, రియాజ్, ఆనంద్, సందీప్, కిరణ్, సుభాశ్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సుధీర్‌కుమార్, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌ను నమ్మితే మోసమే..**

**- ప్రచార సభలో వివరించిన కర్ణాటక వ్యక్తి**

కాంగ్రెస్‌ను నమ్మితే తెలంగాణకు మోసం జరుగుతుందని కర్ణాటకలోని మగ్దుంపూర్ గ్రామానికి చెందిన రైతు ప్రకాశ్ ఆవేదన వ్యక్తం చేశాడు. కోహీర్ మండలంలోని బిలాల్‌పూర్‌లో మాణిక్‌రావుకు మద్దతుగా ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రకాశ్ మాట్లాడుతూ కర్ణాటకలో వ్యవసాయానికి 5గంటల కరెంటు ఇస్తున్నారన్నారు. 24గంటలు కరెంటు ఇచ్చే సీఎం కేసీఆర్ దేశంలో మరెక్కడా లేరన్నారు. కేసీఆర్ చేసిన పనుల్లో కాంగ్రెస్ వాళ్లు రెండు శాతం చేయలేరన్నారు. కర్ణాటకలో ఇవ్వనివి, తెలంగాణలో ఎలా ఇస్తారన్నారు.

**- పేదల కోసం బీఆర్ఎస్ మ్యానిఫెస్టో**

బీఆర్ఎస్ ప్రజాసంక్షేమానికి ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకటించిందని జహీరాబాద్ మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ తెలిపారు. జహీరాబాద్‌లోని బాగారెడ్డిపల్లిలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి మ్యానిఫెస్టో రూపొందించారన్నారు.




కోహీర్ : బిలాల్‌పూర్ గ్రామంలో ప్రచారసభలో మాట్లాడుతున్న కర్ణాటకకు చెందిన ప్రకాశ్



జహీరాబాద్ : బాగారెడ్డిపల్లిలో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభిస్తున్న నామ రవికిరణ్

## బీఆర్ఎస్‌లోకి వలసలు

ఝరాసంగం/ కోహీర్, నవంబర్ 18: సీఎం కేసీఆర్ సర్కార్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, బీఆర్ఎస్ పార్టీకి మద్దతు పెరుగుతున్నది. ఝరాసంగం మండలం ఎల్గోయి గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన రియాజ్, సమీ, ఇబ్రహీం, హపీజ్, సిరాజ్ తదితరులు శనివారం సీడీసీ చైర్మన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఓంప్రకాశ్ పాటిల్, మురళి, నర్సింహులు, గౌస్‌సాబ్, రమేశ్, నందుమహరాజ్, మంజుర్, నజీమ్, ప్రవీణ్, మల్లేశ్ పాల్గొన్నారు.

**మాణిక్‌రావు సమక్షంలో చేరికలు**

కోహీర్ మండలంలోని బిలాల్‌పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు మాణిక్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే మాణిక్‌రావు చేస్తున్న సేవలకు ఆకర్షితులయ్యారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు, గ్రామాధ్యక్షుడు భక్షుపటేల్, సర్పంచ్ నర్సింహులు, ఉపసర్పంచ్ శైలజానర్సింహులు ఉన్నారు.



ఝరాసంగం : బీఆర్ఎస్‌లో చేరిన ఎల్గోయి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు



కోహీర్ : బిలాల్‌పూర్‌లో ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

## చెరుకు తరలింపు అడ్డుకోవద్దు

- ఫ్యాక్టరీలకు తరలించుకునే అవకాశం కల్పించాలి
- 'కేన్' కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వులు రద్దు చేయాలి
- డీసీఎంఎస్ ఉమ్మడి జిల్లా చైర్మన్ శివకుమార్

జహీరాబాద్, నవంబర్ 18: చెరుకు రైతులు క్రషింగ్ కోసం ఇతర ఫ్యాక్టరీలకు తరలిస్తుండగా తనిఖీల పేరుతో అడ్డుకోవద్దని అధికారులను డీసీఎంఎస్ చైర్మన్ మాల్కాపూరం శివకుమార్ కోరారు. ఈ మేరకు శనివారం సంగారెడ్డిలోని జిల్లా చెరుకు అభివృద్ధి అధికారి రాజశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. జహీరాబాద్ జోన్ పరిధిలోని చెరుకు రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. కేన్ కమిషన్ జారీ చేసిన ఉత్తర్వులు రద్దు చేసి, చెరుకును ఇతర ఫ్యాక్టరులకు తరలించుకునే అవకాశం రైతులకు కల్పించాలన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ వెంట బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వైజానాథ్, ఎండీ యాకుబ్ ఉన్నారు.

**చెరుకు వాహనాలను అడ్డుకోవద్దు**

జహీరాబాద్ చెరుకు రైతులు క్రషింగ్ కోసం కర్ణాటకకు తరలిస్తే రవాణాశాఖ అధికారులు ఆడ్డకుంటున్నారని చెరుకు రైతు సంఘం నాయకులు ఢిల్లీ వసంత్‌కుమార్, కొండల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ నర్సింహారెడ్డి తెలిపారు. జహీరాబాద్‌లో వారు మాట్లాడుతూ.. కొత్తూర్(బీ) గ్రామంలోని ట్రైడెంట్ చక్కెర ఫ్యాక్టరీలో క్రషింగ్ ప్రారంభించకపోవడంతో రైతులు కర్ణాటకకు తరలిస్తే అధికారులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. చెరుకు కమిషన్ జారీ చేసిన జీవోను వెంటనే నిలిపి వేయాలని కోరారు. సమావేశంలో నాయకులు విశ్వనాథ్‌యాదవ్, అశోక్‌పాటిల్ ఉన్నారు.

## శాంతిభద్రతలకు సహకరించాలి

- ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- జహీరాబాద్ డీఎస్పీ రఘు, సీఐ వెంకటేశ్

జహీరాబాద్/ న్యాల్‌కల్/ కోహీర్, నవంబర్ 18 : శాసనసభ ఎన్నికలు ప్రశాంతగా నిర్వహిచడానికి, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని జహీరాబాద్ డీఎస్పీ రఘు పిలుపునిచ్చారు. శనివారం జహీరాబాద్ పట్టణంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి పోలీసు శాఖ కృషి చేస్తుందన్నారు. ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కు స్వచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ప్రజల్లో భయాన్ని పారద్రోలి, రక్షణ కల్పించడానికే గ్రామాల్లో కేంద్ర బలగాలతో కలిపి పోలీసులు కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫ్లాగ్‌మార్చ్‌లో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కమాండర్ రాహుల్, ఆర్ఐ షేక్ అహ్మద్, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ మండలకేంద్రంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్సు, పోలీసులు కవాతు నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డీఎస్పీ రఘు అన్నారు. కార్యక్రమంలో రూరల్ సీఐ నోముల వెంకటేశ్, హద్నూర్ ఎస్సై రామానాయుడు పాల్గొన్నారు.

కోహీర్ పట్టణంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించారు. భయం లేకుండా ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకోవాలని ఎస్సై విజయ్‌కుమార్ కోరారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత.. కేసు నమోదు

జహీరాబాద్, నవంబర్ 18 : ప్రభుత్వ అనుమతి లేకుండా మద్యం అమ్మకాలు చేస్తున్న షాపుపై దాడి చేసి మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని, నిర్వాహకుడిపై కేసు నమోదు చేశామని స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు. శనివారం జహీరాబాద్ మండలం బుర్ధిపాడు గ్రామంలో ఒక వ్యక్తి ఎన్నికల నిబంధనలు అతిక్రమించి, అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్నాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు దుకాణంపై దాడి చేసి, మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా షాపులో నిల్వ చేసిన మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. 20.174 లీటర్ల మద్యాన్ని జహీరాబాద్ రూరల్ పోలీసులకు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు.

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
హెడ్ ఆఫీస్ : వరంగల్ రీజినల్ ఆఫీస్ : సంగారెడ్డి

వేలం అమ్మకం ప్రకటన (బంగారం)

దిగువ తెలిపిన వ్యక్తులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, వారు తమ రుణ ఖాతాలలో బకాయి మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వారికి నోటీసులు పంపబడినవి. అందువల్ల **28-11-2023**న లేదా ఆలోగా బకాయి మొత్తాలు మరియు ఇతర ఛార్జీలు చెల్లించి తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విడిపించుకోవాల్సిందిగా వారు కోరబడుతున్నారు. విఫలమైనచో సదరు సెక్యూరిటీలు **28-11-2023న సా॥ 4.00 గం.కు** లేదా తరువాత ఏదేని ఇతర అనుకూలమైన తేదీన బ్యాంక్ పూర్తి విచక్షణ మేరకు తదుపరి నోటీసు లేకుండా **సంబంధిత శాఖల** వద్ద బ్యాంక్ ఆవరణ వద్ద రుణగ్రహీత ఖర్చుతో బహిరంగ వేలంలో బ్యాంక్ ద్వారా విక్రయించబడతాయి.

| క్ర. సం. | బంగారం రుణ ఖాతా నెం. | రుణగ్రహీత పేరు & చిరునామా | బంగారం గ్రాములలో | శాఖ పేరు |
|---|---|---|---|---|
| 1 | 73194261649 | **బోయిని పాండయ్య, తండ్రి: రాములు,** ఇం.నెం. 7-95/1/A/2, లింగమయ్య కాలనీ, అమీన్‌పూర్, పటాన్‌చెరు (మం), సంగారెడ్డి (జి), పిన్: 502 032. | 9.84 | అశోక్ నగర్ (8115) మొబైల్ నెం. 9440903959 |
| 2 | 73194432822 | **ప్యారారాం కిష్టయ్య, తండ్రి: భూమయ్య,** ఇం.నెం. 1-42/1, నాగులపల్లి (గ్రా), వట్పల్లి (మం), సంగారెడ్డి (జి)-502 269. | 42.2 | వట్పల్లి (8144) మొబైల్ నెం. 9490157391 |
| 3 | 73209616272 | **దూడ యాదయ్య, తండ్రి: లింగమయ్య,** ఇం.నెం. 2-31-2, చౌట్కూర్ (గ్రా), పుల్కల్ (మం), సంగారెడ్డి (జి)-502 273. | 59.51 | చౌట్కూర్ (8138) మొబైల్ నెం. 9490157387 |
| 4 | 73208772877 | **నాగళ్ల మల్లేశం, తండ్రి: పెంటయ్య,** ఇం.నెం. 5-33/1, చౌట్కూర్ (గ్రా), పుల్కల్ (మం), సంగారెడ్డి (జి)-502 273. | 25.19 | చౌట్కూర్ (8138) మొబైల్ నెం. 9490157387 |

**తేది: 18-11-2023** సం/- **రీజినల్ మేనేజర్, APGVB, సంగారెడ్డి రీజియన్.**